




జ్ఞాన యోగం

విచారణ

అన్నావధూత వాక్యాషనము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.


ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120035501

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సర్వవేదసారజనితానర్గళ సంసారతరణియును,

అన్యావధూత వాగ్భూషణము

శ్రీమద్బృహద్వాసిష్ఠసిద్ధాంతనిర్ధారణులైన,
శ్రీమత్పరమహంసాదిబిరుదాంకితులగు భూమానంద
అన్యావధూత స్వాములవారిచే
సర్వజనులకు కైవల్యప్రాప్తి జెందచేయునట్టుల రచియింపఁబడిన

ఇది

సచ్చిదానంద వేంకటేశ్వర అవధూతగారి ప్రేరణచే
బ్రహ్మశ్రీ గౌరావఝ్ఝుల - రామకృష్ణ
సచ్చిదానంద సద్గురుస్వామి వారిప్రియశిష్యులైన
సికింద్రాబాద
వైశ్యశ్రీ గుండా- భూమయ్యగుప్తగారి ద్రవ్యసహాయముచే

:-o-:

చీకోటివీరన్న అండునన్నుగారి సుబోధ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడియె
మొదటికూర్పు ౧౦౦౦ ప్రతులు
౧౯౧౪
వెల ౧ అణా.

శ్రీమదఖండసచ్చిదానందగురుపరబ్రహ్మణేనమః

అన్నావధూతవాగ్భూషణం.

శ్లో॥ ఓంనమోగురునాథాయ । రాజరాజేశ్వరాయచ।
బోధానందస్వరూపాయ । భూమానందాయతేనమః॥

లోకమందొకానొక పురుషుండనేకజన్మాంతరములనుండి నిత్యనైమిత్తికాదికర్మల ఫలసంగరహితుండై యాచరించి పరిశుద్ధాంతఃకరణుండై సర్వముకర్మనిర్మితమని యోచించి దేహేంద్రియాద్యభిమానంబువిసర్జించి సంసారసాగరంబు తరించుటకై యొకానొకబ్రహ్మవేత్త చరణారవిందంబులసేవించి సాధనచతుష్టయ సంపదయను కానుక చేతబట్టుకొని హే గురునాథా పరమదయాపరమమూర్తులగు దేవరవారు నాయందత్యంత కరుణగలవారై నన్ను ఈయనిత్య సంసార సాగరంబును అతిసులభోపాయముగా దాటించగలరని నేనుత్రికరణశుద్ధిగా మిమ్మునమ్మియున్నాను కాబట్టి యేవిధముగానైన నన్నుతిరిగిజన్మమునకు రానివ్వని స్వస్వరూపజ్ఞానంబునాకు కటాక్షించవలయునని వేడగా ఆబ్రహ్మవేత్త అత్యంత సంతోషముగలవాడై నాయనా నీవుభయపడవలశినదిలేదు నీవుసంసారసముద్రమును అతిసులభముగాతరించెదవు నిశ్చలచిత్తుండవై నేనుబోధించు వాక్యములయందు సావధానచిత్తుండవై వినుమనిసద్గురుండిట్లనియె. ఓశిష్యా నాలుగువేదముల యుపనిషత్తులయందు నాలుగుమహావాక్యములు కలవు అవియేవనగా ఋగ్వేదజ్ఞానకాండయందు 'ప్రజ్ఞానంబ్రహ్మ' అనేలక్షణవాక్యమున్ను యజుర్వేదజ్ఞానకాండయందు 'అహంబ్రహ్మాస్మి' యనేఅనుభవా

నుష్ఠానవాక్యమున్ను సామవేదజ్ఞానకాండమందలి 'తత్వమసి' యనేగురువాక్యమున్ను అధర్వణవేదజ్ఞానకాండమందలి 'అయమాత్మాబ్రహ్మ' యనేసాక్షాత్కారవాక్యమున్ను యీనాలుగు మహావాక్యములయొక్క అర్థవిచారమువలనకలిగినజ్ఞానంబువల్లనీవు సకలసంశయరహితుండవై జన్మమరణతరంగములుగలిగిన సంసారసముద్రంబును తరించి ముక్తుండవయ్యెదవుగావున నిశ్చలచిత్తుండవై వినుమని యిట్లనియె. మొదటిలక్షణవాక్యమునకు ప్రజ్ఞానమనియు బ్రహ్మమనియు రెండుపదములు యేవాక్యమందైనను వాక్యార్థజ్ఞానమునకు పదార్థజ్ఞానముకారణముకాబట్టి మొదటపదార్థవిచారమేచేయవలశినది. ప్రజ్ఞానమనగా * శ్లో॥ ఏనేక్షతేశృణోతీదం। జిఘ్రతివ్యాకరోతిచ।స్వాదస్వాదువిజానాతి।తత్ప్రజ్ఞానముదీరితం॥అర్థము॥ అంతఃకరణ వృత్తితోగూడి నేత్రములగుండా చూడబడ్డ రూపంబులనే జ్ఞానంబులవల్ల తెలియబడుచున్నదో చెవులగుండా వినబడ్డ శబ్దంబు నే జ్ఞానంబువల్ల నిదియొకానొకశబ్దమని తెలియబడుచున్నదో చర్మముగుండాస్పర్శను యేజ్ఞానంబుచేత గురుతెరుగబడుచున్నదో జిహ్వేంద్రియంబువల్ల వుప్పుపులుసుమొదలుగాగలషడ్రుచు లేజ్ఞానంబుచేత తెలియబడుచున్నవో ఘ్రాణేంద్రియంబువలన సువాసనదుర్వాసన లేజ్ఞానంబుచేత తెలియబడుచున్నవో యేజ్ఞానంబుచేత వాక్పాదపాణిపాయూపస్థలకు విషయములగు వచనదానగమనవిసర్గానందంబులు తెలియబడుచున్నవో నేజ్ఞానంబుచేత సకలేంద్రియములనుండి సమస్తవిషయంబుల తెలియబడుచున్నవో అట్టి జ్ఞానమే ప్రజ్ఞానమని వేదాంతసిద్ధాంతము అయితే యీప్రజ్ఞానమునకు ఈదేహేంద్రియ మనఃప్రాణాదులన్నియును వాచ్యార్థంబులు గాన యిన్నింటిని గురుతెరిగే జ్ఞానమే ప్రజ్ఞానమని నిశ్చయించుకోవలశినది. శ్లో॥ చతుర్ముఖేంద్రదేవేషు।మనుష్యాశ్వగవాదిషు। చైతన్యమేకంబ్రహ్మాతః ప్రజ్ఞానంబ్రహ్మమయ్యపి ॥అర్థము॥బ్రహ్మవిష్ణురుద్రేంద్రాదిదేవతులయం

దును మనుష్యులయందును అశ్వములు గోవులు మొదలైన సమస్తశరీరాదులయందును పిపీలికాదిబ్రహ్మపర్యంతమున్ను యిప్పుడుచెప్పబడ్డ ప్రజ్ఞానమేయుండి సమస్తమునుగురుతెరుగుచున్నదిగనుక యాప్రజ్ఞానమే బ్రహ్మమని వేదాంతసిద్ధాంతము, ఇందుకు బ్రహ్మాది పిపీలికాంతమైనశరీరంబులన్నియును వాచ్యార్థము, ఇన్నింటిని గురుతెరిగే సచ్చిదానందమైన బ్రహ్మమే లక్ష్యార్థము ఇఘను (అహంబ్రహ్మాస్మి) యనేవాక్యార్థము ఈవాక్యమునకును అహమనిన్ని బ్రహ్మమనిన్ని అస్మియనిన్ని మూడు పదములుగలవుగాన మొదట అహమను పదంబున కర్థం బెటువలెననిన శ్లో॥ పరిపూర్ణపరాత్మాస్మి! దేహేవిద్యాధికారిణి। బుద్దేసాక్షితయాస్థిత్వా! స్ఫురన్నహమితీర్య తె॥అర్థము॥ అవిద్యాసంబంధమైన దేహేంద్రియమనఃప్రాణాదులకు అధికారియైనబుద్ధికి సాక్షియై పరిపూర్ణమై ఆత్మయై యేదిగలదో ఆయాత్మే అహమను పదమునకులక్ష్యార్థము యిప్పుడుచెప్పిన దేహేంద్రియ మనఃప్రాణాదులన్నియును వాచ్యార్థములుగాన యీవాచ్యార్థములుమిధ్యాభూతంబులని యిన్నింటినిగురుతెరిగే అఖండసచ్చిదానందాద్వయ లక్ష్యార్థమేనేనని నిశ్చయించవలసినది ఇఘను బ్రహ్మమనుపదమునకర్థం బెటువలెననగా * శ్లో॥ స్వతఃపూర్ణపరాత్మాత్ర బ్రహ్మశబ్దేనవర్ణితః ॥ అర్థము॥ సర్వదేశ సర్వకాల సర్వావస్థలయందున్ను స్వతస్సిద్ధమై సర్వత్రాపరిపూర్ణమై బ్రహ్మమనుశబ్దముచేతవర్ణింపబడ్డపరమాత్మ యేదిగలదో అదేబ్రహ్మపదమునకు లక్ష్యార్థము ఇఘను యీచెప్పబడ్డ దేశకాలావస్థాదిసమస్తంబును బ్రహ్మపదంబునకు వాచ్యార్థము గావున యీవాచ్యార్థములు నిరసించగా మిగిలినసత్యజ్ఞానానందమే బ్రహ్మమని నిశ్చయించవలశినది ఇఘను. అస్మియనేపదమునకు * శ్లో॥ అస్మిత్యైక్యపరామర్శ్య! తేనబ్రహ్మభవామ్యహం॥అర్థము॥యిప్పుడుపైనచెప్పిన అహం బ్రహ్మపదములయొక్క వాచ్యార్థములనిరసించగా మిగిలినలక్ష్యార్థ

మొకటేయని అహంపదమునకు లక్ష్యార్థమగు సచ్చిదానందకూటస్థాత్మ బ్రహ్మపదమునకు లక్ష్యార్థమగు సత్యజ్ఞానానంద బ్రహ్మమనిన్ని తత్సత్యజ్ఞానానందబ్రహ్మమే సచ్చిదానంద కూటస్థాత్మయనిన్ని యాత్మపరమాత్మలక భేదంబగు ఐక్యమునస్మియను పదంబు బోధించునుగనక యీ బోధయందు నిశ్చలచిత్తుండగు బ్రహ్మవేత్త బ్రహ్మమేనేను నేనేబ్రహ్మమునని నిశ్చయించి యీయనుసంధానంబు సర్వదేశసర్వకాల సర్వావస్థలయందాచరించుచు నిర్భరులై యుండువారే జీవన్ముక్తులని వేదాంతసిద్ధాంతము. యిందుకుసందేహంబు లేదు ఇఘను తత్వమసియనే గురువాక్యమునకు తత్పదమనిన్ని, త్వంపదమనిన్ని, అసిపదమనిన్ని, మూడు పదములు యిందుకు మొదటిదైన తత్పదంబునకు * శ్లో॥ ఏకమేవాద్వితీయ్యంసన్నామరూపవివర్జితం। సృష్టేఃపురాధునాప్యస్య। తాదృక్త్వంతదుదీర్యతే ॥ అర్థము ॥ సృష్టికిపూర్వమందు నామరూపములేనిదై తనకంటెవేరులేనిదై ఒకటైనయేపరిపూర్ణబ్రహ్మగలదో అదేతత్పదమునకు లక్ష్యార్థము యిందుకు వాచ్యార్థము సర్వజ్ఞత్వసర్వేశ్వరత్వసర్వాంతర్యామిత్వాది గుణంబులుగలిగి మాయామయమగు కారణోపాధియేదిగలదో అదేతత్పదవాచ్యార్థము ఇఘను త్వంపదంబునకు * శ్లో॥ శ్రోత్రాదిదేహేంద్రియాతీతం। వస్తుత్వంపదేరితం ॥ అర్థము ॥ శ్రోత్రాదిజ్ఞానేంద్రియములద్వారా శబ్దాదివిషయములనున్ను వాగాదికర్మేంద్రియములద్వారా వచనాదివిషయములనున్ను మనాదిఅంతఃకరణచతుష్టయములద్వారా సంకల్పాదివిషయములనున్ను ప్రాణాపానాదులద్వారా క్షుత్పిపాసాదులున్ను యేజ్ఞానముచే తెలియబడుచున్నదో ఆకూటస్థాత్మేత్వంపదలక్ష్యార్థము ఇప్పుడు చెప్పబడ్డ దేహేంద్రియమనః ప్రాణాదులున్ను అవిద్యాప్రతిబింబమున్ను కించజ్ఞత్వ కర్తృత్వ భోక్తృత్వాది గుణంబులుగలిగి అవిద్యామయమైన కార్యోపాధులన్నియును త్వంపదవాచ్యార్థములు గనక యీవాచ్యా

ర్థములను గురు తెరిగేకూటస్థుడే యాత్మయని వేదాంతసిద్ధాంతము ఇఘను అసియనేపదంబునకు ॥ శ్లో॥ ఏకతాగ్రాహ్యతేసీతి తద్వైక్యమనుభూయతాం॥ అర్థము ॥ ఓశిష్యాసృష్టికిపూర్వమందు నామరూపరహితమై అద్వయమై యఖండమై పరిపూర్ణమై యేబ్రహ్మముగలదో ఆబ్రహ్మమే యీపిండాండమందు కూటస్థాత్మయైప్రకాశించుచున్నదిగాన యీకూటస్థమైన యాత్మవేనీవు అని వాచ్యార్థద్వయనిరసనంబుచేసి యుభయపదంబులకు లక్ష్యార్థమొకటేయని తల్లక్ష్యార్థంబగు నిరావరణపరిపూర్ణాద్వితియ్యబ్రహ్మమేనీవని అసిపదంబఖండంబుగ బోధించుచున్నదిగావున యీవాక్యార్థవిచారమువల్ల కలిగినఫలమేమియనగా సంశయరహితంబేఫలమని వేదాంతసిద్ధాంతము ఇఘనుఅయమాత్మాబ్రహ్మమనేపదమందు అయమనిన్ని, ఆత్మయనిన్ని, బ్రహ్మమనిన్ని, మూడుపదములుగలవు యిందులో అయమనేమొదటిపదమునకు ＊ శ్లో॥ స్వప్రకాశాపరోక్షుత్వా । దయమిత్యుక్తతోమతం॥ అర్థము॥ స్వప్రకాశమైయపరోక్షమైనదే అయమనుపదమునకులక్ష్యార్థముఇఘనుఆత్మపదంబునకు ＊ శ్లో॥అహంకారాదిదేహాంతా।త్ప్రత్యగాత్మేతిగీయతే ॥అర్థము॥అహంకారము మొదలుకొని దేహాంతపర్యంతము వ్యాపించియున్న యేప్రత్యగాత్మగలదో అదేఆత్మపదమునకు లక్ష్యార్థము యిప్పుడు చెప్పిన అయమాత్మాయనెడి పదంబులకు దేహేంద్రియమనఃప్రాణాదులన్నియు వాచ్యార్థంబులని వేదాంతసిద్ధాంతము. ఇఘను బ్రహ్మపదమునకు అర్థమెట్లాగంటె ＊ శ్లో॥ దృశ్యమానస్యసర్వస్య। జగతస్తత్వమీర్యతే। బ్రహ్మశబ్దేనతద్బ్రహ్మ। స్వప్రకాశాత్మరూపకం ॥అర్థము ॥ దృశ్యమైనటువంటియీస్థావరజంగమాత్మకమైన యావత్ప్రపంచమునకు అతీతమై యేదిప్రకాశించుచున్నదో అదేబ్రహ్మపదమునకులక్ష్యార్థము యిప్పుడు చెప్పిన పిపీలికాది బ్రహ్మపర్యంతమున్ను స్థావరజంగమాత్మకమైన యీసమస్తదృశ్యప్రపంచము యావత్తున్ను బ్రహ్మపదమునకు వాచ్యార్థము.

అయితే స్వప్రకాశమైన కేవలాత్మకు బ్రహ్మమని శబ్దమాత్రనపలుకంబడ్డ
దిగాన నాశబ్దమే సమస్తప్రపంచమయమయినదిగాన తచ్ఛబ్దాతీతమైనదే
బ్రహ్మమని వేదాంతసిద్ధాంతము యిందుకు యీనాలుగుమహావాక్యముల
పదార్థంబులకన్నింటికేకార్థం బెటువలెననగా * శ్లో॥ మాయావిద్యే
విహాయైవా। ఉపాధిపరజీవయోః । అఖండం సచ్చిదానంద। పరబ్రహ్మవిల
క్ష్యతే ॥ అర్థము ॥ దేశకాలవస్తుత్రివిధపరిచ్ఛేదశూన్యంబైన సచ్చిదా
నందపరబ్రహ్మమే మాయాఉపాధివల్ల ఈశ్వరుడనిన్ని, అవిద్యోపాధివల్ల
జీవుడనిన్ని, కోకిలఃపికయనుభంగి పర్యాయనామంబులుగలిగినట్టుగా తో
చబడ్డది గావున తదుపాధిద్వయదోషరహితునకు అంతటాఅఖండసచ్చిదా
నంద పరబ్రహ్మమే నిశ్చయంబైయుండును యిందుకు, ప్రజ్ఞానమనిన్ని, అ
హమనిన్ని, త్వంఅనిన్ని, అయమాత్మాయనే పదములకన్నింటికిన్ని స్థూల
సూక్ష్మకారణంబులనే దేహత్రయములున్ను జాగ్రితాద్య వస్థాత్రయము-
లున్ను అన్నమయాదిపంచకోశములున్ను చతుర్వింశతి తత్వములున్ను
యిన్నింటికికారణమైన అవిద్యనున్ను అవిద్యాప్రతిబింబంబులగు విశ్వాది
జీవత్రయమున్ను స్వాధిష్టాన చిదాభాసునియొక్క కించిజ్ఞత్వ కర్తృత్వ
భోక్తృత్వాది గుణంబులుంగూడి వాచ్యార్థంబులగును యీచెప్పబడ్డ
వాచ్యార్థంబులకుసాక్షియై అంతరంగబాహ్యేంద్రియములను వాటివిష
యములతోనున్ను గురుతెరుగుచుండే కూటస్థుడేలక్ష్యార్థము ఇతనుబ్ర
హ్మమనిన్ని తత్పదమనిన్ని యీపదద్వయములకు పిపీలికాదిబ్రహ్మపర్యం
తమున్ను సమస్తస్థావరజంగమాత్మకమైన ప్రపంచముయావత్తున్ను మా
యాప్రతిబింబేశ్వరవిరాటాదిత్రయంబును ఈశ్వరునియొక్క సర్వజ్ఞత్వ స
ర్వేశ్వరత్వ సర్వాంతర్యామిత్వ సర్వసృష్టిపాలకలయత్వాది గుణంబులుం
గూడి వాచ్యార్థంబులగును సృష్టికిపూర్వమందున్ను సృష్టివున్నప్పుడును
సృష్టిలయమైనప్పుడును వొకటిచేతబాధింపబడక అచలమైయున్న నిరావర

ణపరిపూర్ణబ్రహ్మమేలక్ష్యార్థము ఇఘను అస్మియనిన్ని అసియనిన్ని రెం డుపదములచేత యిప్పుడుచెప్పబడ్డ ప్రజ్ఞానపదఅహంపదత్వం పదఅయమా త్మా పదంబులవాచ్యార్థంబులున్ను బ్రహ్మపదతత్పద వాచ్యార్థంబుల నున్ను యీయుభయవాచ్యార్థంబులే మాయావిద్యలగు ఉపాధిద్వయం బులుగనుక యీఉపాధిద్వయంబులు నిరసించగా అన్నిపదంబులకఖండము గానిలచిననిరావరణాధిష్ఠాన పరిపూర్ణబ్రహ్మమేనీవని అసిపదంబుచేతను నే నుబ్రహ్మమునైతినని అస్మియనుపదంబుచేతను అఖండముగా బోధించును గనుక నీవుసకలసంశయరహితుండవై ఉపాధిద్వయదోషరహితుండవై నిరా వరణపరిపూర్ణాద్వితీయ బ్రహ్మమే నేనని నిశ్చయాత్ముండవై యుండు నీకు బ్రహ్మ,క్షత్రియ,వైశ్య,శూద్రాది,వర్ణంబులును,బ్రహ్మచర్యాద్యాశ్రమం బులును, సజాతీయ్య, విజాతీయ్య, స్వగతభేదంబులు లేవు. నీవు కేవలపరిపూ ర్ణాద్వితీయ్యబ్రహ్మమాత్రుండవని సమస్తశ్రుతిస్మృతి పురాణేతిహాసంబులు బల్కుచుండుగాన, సర్వదేశసర్వకాలసర్వావస్థలయందున్ను యీమహావా క్యార్థ విచారణవల్ల సకలసంశయరహితుండవై నిర్భరత్వంబున స్వస్వరూ పానుసంధానమే పురుషార్థముగలవాడవై యుండవలయు నిందుకుసమ్మతి

శ్రుతి జీవన్ముక్తిమవాప్యప్రారబ్ధప్రతిభాసనాశపర్యంతం స్వస్వరూపాను సంధానేనవశేత్ । స్వస్వరూపసంధానంవినాన్యథాచార పరోనభవేత్॥

అర్థము॥ జీవన్ముక్తినిపొందినబ్రహ్మవేత్త ప్రారబ్ధాధీనమైనట్టిదిన్ని తనయం దుఆభాసమై ఆత్మకంటేవేరుగాదోచే యీదేహము నశించేపర్యంతమున్ను స్వస్వరూపాను సంధానమేచేయవలశినది స్వస్వరూపానుసంధానము విడచి యితరాంతర మతాంతర సాధనాంతరాద్యా చారంబులు పొందగూడదని వేదాంత సిద్ధాంతము. యిందుకుసంశయములేదు అనగాశిష్యుండుముకుళి తహస్తుండై,స్వామీ జీవన్ముక్తినిపొందవలయునని శ్రుతిప్రమాణమువల్ల దే వరవారు ఆనతిచ్చినారుగనక, ఆజీవన్ముక్తియనగానెట్టిది స్వస్వరూపాను

సంధానమనగానెయ్యదియో, దానినాకుసవిస్తారముగా బోధించవలశినదని వేడగా నాశిష్యునిమీద అత్యంతకరుణగలవారై హేఅనఘా, జీవన్ముక్తి యనగా ప్రమాణములైన శృతిస్మృతిపురాణేతిహాసంబులయందు చెప్పబడుచున్నది అదియెటువలెనంటె * శృతి * జీవఃపంచవింశకః। స్వకల్పితచతుర్వింశతితత్వం పరిత్యజ్యషడ్వింశక పరమాత్మాహమితినిశ్చయాజ్జీవన్ముక్తోభవతి ॥ అర్థము ॥ యీదేహేంద్రియమనఃప్రాణాదులయందు తాననేయభిమానంబిదివరకువుంచిన నీయాత్ముండు తనస్వసంకల్పమువల్ల కల్పితమైన చతుర్వింశతితత్వములు అనగా జ్ఞానేంద్రియపంచకమున్ను కర్మేంద్రియపంచకమున్ను ప్రాణాదిపంచకమున్ను శబ్దాదివిషయపంచకమున్ను మనాద్యంతఃక్కరణచతుష్టయమున్ను కూడాయిరువదినాలుగుతత్వములు యీతత్వములేశరీరత్రయమనిన్ని అవస్థాత్రయమనిన్ని పంచకోశములనిన్ని చెప్పబడుచుండును కనక యీతత్వములయందుండెడి యభిమానంబుగల యిరువదియైదవవాడగుజీవుండు యిప్పుడుచెప్పిన యిరువదినాలుగు తత్వములనుపరిత్యజించి యీతత్వములను వాటివాటివిషయములయందు అప్రవర్తించుచుండగా వాటికిసాక్షిభూతుండై వాటినిగురుతెరుగుచుండే తనకు ముఖ్యబింబభూతుండగు పరమాత్ముండనేనని నిశ్చయించిన పుణ్యపురుషుండేజీవన్ముక్తుండుయిదిగాక *శ్లో॥నేతినేతీతివాక్యార్థేనం। శేషితంపూర్ణముచ్యతే ॥అర్థము॥ యీదేహమునేనుగానుయింద్రియములునేనుగాను వాటివల్లదెలియబడేయింద్రియములవిషయములునేనుగాను ప్రాణాదులునేనుగాను అంతఃక్కరణచతుష్టయమునేనుగాను యిందులో జన్మమరణవర్ణాశ్రమ ధర్మాదులకు అనుకూలమైన స్థూలశరీరములునేనుగాను క్షుత్పిపాసకామక్రోధాదులకనుకూలమయిన లింగశరీరమునేనుగాను అనాద్యవిద్యానిర్వాచ్యంబగు కారణశరీరంబునేనుగాను అన్నమయాది పంచకోశంబులు నేనుగాను అవస్థాత్రయములునేనుగాను నేను అవస్థాత్రయములయందు

ఒకటిపోయి ఒకటివస్తూవుండే యీఅవస్థాత్రయములం[illegible] ఒకటి చేత బాధింపబడక యెప్పటికొకతీరుగానేవుండి యీచెప్పినమూడు స్వమాత్రసాక్షియై సర్వంబును గురుతెరుగుచుండెడి యాత్మనేనని సర్వకాలములందు యీవిచారమందే మనస్సుస్థిరపరచడమే స్వస్వరూపానుసంధానమని వేదాంతసిద్ధాంతము. ఇదిగాక * శ్రు॥ జీవస్థితివినాశేషు।నోదయాస్తమయేషుచ సమమేవమనోయస్య । సజీవన్ముక్తఉచ్యతే ॥ అర్థము॥ జననస్థితివిలయంబులును, ఉదయాస్తమయములును, యేమహాత్మునకు సమానముగానుండునోఅతండేజీవన్ముక్తుండనిన్ని * శ్రు॥ యస్మాన్నోద్విజతేలోకే। లోకాన్నోద్విజతేచయః । హర్షామర్షభయాన్ముక్తో । సజీవన్ముక్తఉచ్యతే॥ అర్థము॥ యేబ్రహ్మవేత్తలోకములకుభయపడడో, యేబ్రహ్మవేత్తలోకమునుభయపెట్టడో సుఖదుఃఖాది ద్వంద్వభయములను విడువబడ్డపురుషుండెవడో, అతడేజీవన్ముక్తుండనుటకుసందేహంబులేదు. యీవిధంబుగా సమస్తశృతిస్మృతిపురాణేతిహాసములు నిస్సంశయంబుగా పల్కుచుండుగావున, నీవుయంతమాత్రమున్ను యేయొక్కవికల్పమున్ను లేక సర్వదేశ, సర్వకాల, సర్వావస్థలయందు, (అహంబ్రహ్మాస్మి) యనేమహావాక్యానుసంధానంబుజేయుచు తదర్థంబునందు మగ్నుండవై, తద్రూపుండవై, నిర్భరుండవైయుండుము. యిందుకు భగవద్గీతావాక్యము * శ్లో ॥ తద్బుద్ధయస్తదాత్మాన। స్తన్నిష్ఠాస్తత్పరాయణాః।గచ్ఛన్త్యపునరావృత్తిం।జ్ఞాననిర్ధూతకల్మషాః॥ అర్థము॥ ఆయొక్కనిరావరణపరిపూర్ణాద్వితీయబ్రహ్మమేనేనని నిశ్చయించి,ఆబ్రహ్మమందేనిష్టగలిగి, తత్పరాయణుండైనబ్రహ్మవేత్త పునరావృత్తిరహితంబైన పదంబునుబొందును. యెందువల్లననగా జ్ఞానముచేతసమస్తకల్మషములుపోగొట్టినవాడుగనుకనే,తానుపరిపూర్ణుండగునునిందుకుసందేహంపవలదని భగవద్వాక్యముగలదుగనక, నీవున్నుఆబ్రహ్మమందేనిశ్చయముకలవాడవై, యీబ్రహ్మమేనీయాత్మగాగలవాడవై, బ్రహ్మనిష్ఠాపరుండవై, అఖండానందంబనుభవించుచు సుఖంబుండుమనిన శిష్యుండిట్లనియె. స్వామీ మీరానతిచ్చిన యీస్వస్వరూపజ్ఞానానుభవంబుపూర్వులందెవ్వరేవిధంబున ఆనతిచ్చియుందురో వారియనుభవంబు లెట్టివో శేవకునికి యుపదేశించగలందులకై ప్రార్థనచేయుచున్నానని విన్నపముచేయు

గా, దేశికేంద్రుండిట్లనియె. ఓకుమారకా యిందుకు పూర్వులందరున్ను యీఅభేదమార్గమునే అనుసరించి ముక్తులైనారని సమస్త వేదాంతశాస్త్రములుబల్కుచుండునుగావున, నీమనస్సు దృఢంకాగలందులకు దృష్టాంతముగాకొందరియనుభవములు తెలియపరచెదను, నిశ్చలచిత్తుండవై వినుమనియిట్లనియె. ఓపుత్రికా, అధ్యాత్మరామాయణ బాలాకాండలో శ్రీరామహృదయమందు, శ్రీరామచంద్రుండు ఆంజనేయులనుగూర్చి పలికినదేమంటే * శ్లో॥ ఐక్యజ్ఞానంయదోత్పన్నం। మహావాక్యేనచాత్మనోః తదావిద్యాస్వకార్యైశ్చ। నశ్యత్యేవనసంశయః॥ అర్థము॥ ప్రజ్ఞానాదిమహావాక్యములద్వారాపుట్టబడ్డ ఐక్యజ్ఞానమువల్ల, అవిద్యదానిస్వకార్యములతోకూడానశించి ఆత్మపరమాత్మలనెడి భేదభావంబునిరసనంబై తానేబ్రహ్మంబగుననియును, బాలాకాండప్రథమసర్గయందు యీశ్వరవాక్యము * శ్లో॥ రజ్జావహిమివాత్మానం।జీవోజ్ఞాత్వాభయంవహేత్।పరాత్మాహమితిజ్ఞాత్వా। భయదుఃఖైర్విముచ్యతే॥ అర్థము॥ వృత్తతాడునుచూచి సర్పమనిభయమొందినట్లు తన్నుజీవునిగాయెంతపర్యంతము గుర్తెరుగుచున్నాడో అంతపర్యంతమున్ను, భయదుఃఖములచేత పీడింపబడినట్లుండును. యిదిసర్పంబుగాదు వృత్తతాడనితోచినతదనంతరము సర్పభయమునిరసనమైనట్లు నేను జీవుడనుకాను సాక్షాత్కారమైనపరబ్రహ్మమేనేనని నిర్ధారుండైన బ్రహ్మవేత్తభయదుఃఖములచే విడువబడుననిన్ని * శృ॥ తరతిశోకమాత్మవిత్ ॥అర్థము॥ తన్నుదెలిసినబ్రహ్మవేత్త దుఃఖసాగరమునుతరించుననిశృతివాక్యము* శృ॥ బ్రహ్మవిదాప్నోతిపరం ॥ అర్థము ॥ బ్రహ్మజ్ఞానియైనఆత్మవేత్త సర్వమునకు అతీతతమైన పరబ్రహ్మమునేపొందును. యిందుకుసందేహము లేదు * శ్లో॥ బుద్ధిప్రాణమనోదేహ: హంకృతిభ్యోవిలక్షణః। చిదాత్మాహంనిత్యశుద్ధో।బుద్ధ్వవేత్తీతినిశ్చయః ॥అర్థము॥ ఓశిష్యోత్తమా దేహత్రయ, అవస్థాత్రయ,జీవత్రయ, గుణత్రయ, పంచకోశ, పంచభూత దశేంద్రియ, ప్రాణపంచక,విషయపంచక, అంతఃకరణచతుష్టయాది,సర్వానకు విలక్షణమై, కాలత్రయాబాధ్యమై, శుద్ధమై, బుద్ధమై ప్రకాశించుమండెడి చిదానందంబగు బ్రహ్మమేనేనని నిర్భరత్వంబుచేత నిశ్చయించినవాడే జీవన్ముక్తుండు, యిందుకుసందేహంబు లేదు గావున నీవున్ను నీచేతనెరుగబ

డుచుండే సమస్తదృశ్యజాలమంతయు మిథ్యయని, యిన్నింటిని తెలుపుచుండు సాక్షియైన సత్యజ్ఞానానంద పరిపూర్ణ పరమాద్వైత బ్రహ్మమే నేనని నిశ్చయించి నిర్భరుండవై యుండుమని హస్తమస్తక సంయోగంబు చేసిన తత్క్షణంబున శిష్యుండు పరమానందంబు చేతను ప్పొంగి, హేగురునాథా, మీకరుణావలోకనంబు చేత నిదివరకున్న జన్మమరణ తరంగంబులుగలిగిన అపారావారమైన దుఃఖసాగరంబు దాటి నిర్భరుండనైతినని పునఃపునఃప్రణామంబులు చేసి నిల్చియుండె ॥ శ్లో॥ గచ్ఛన్ స్తిష్ఠన్నుపవిశన్। శయనో వాన్యథాపివా। యథేచ్ఛయావ సేద్విద్వా। న్నాత్మారామస్సదామునిః ॥ అర్థము॥ నడుస్తున్నప్పుడును, నిలచినప్పుడును, కూర్చున్నప్పుడును, శయనించియున్నప్పుడును, సదామననశీలుడగు విద్వాంసుండు యథేచ్ఛగాతనలోతానే ఆనందరూపుండై యుండును. అయితే విద్వాంసుండనగా, విద్యలు సాధించినవాడు విద్వాంసుండు గానేరడు. మరియెవ్వరనగా ॥ శ్లో॥ సర్వాంతరస్థస్య సద్విద్యాపరియుక్తో విద్వాన్॥ అర్థము॥ సర్వాంతర స్థ… దేశములయందును, సర్వకాలములయందును, సమస్త వస్తువులయందును స్థావరజంగమాత్మకమైన సమస్తమందును వె… ప్రకాశించుచుండి ఆసమస్తమును గురుతెరుగుచుండే జ్ఞానస్వరూపియగు ఆత్మను గురుతెరిగినవాడే విద్వాంసుండు॥ యీపక్షమును శంకరాచార్యస్వాములవారు మనీషాపంచకమందు ॥ శ్లో॥ జాగ్రత్స్వప్న సుషుప్తిషు స్ఫుటతరా యాసంవిదుజ్జృంభతే। యాబ్రహ్మాదిపిపీలికాంతతనుషు ప్రోతాజగత్సాక్షిణీ। సైవాహంనచదృశ్యవస్త్వితిదృఢప్రజ్ఞాపియస్యాస్తిచే। చండాలోస్తు సతుద్విజోస్తు గురురిత్యేషామనీషామమ ॥ అర్థము ॥ జాగ్రతయందును, స్వప్నమందును, సుషుప్తియందును. యీ అవస్థాత్రయములకు సాక్షియై వొకటిచేత చలింపబడక బ్రహ్మాదిపిపీలికాంతమైన సకలశరీరాలయందు మణులలోనూత్రంబువలెనే ప్రకాశించుచుండెడి నిరావరణాధిష్ఠాన పరిపూర్ణబ్రహ్మమే నేను. యీదేహేంద్రియమనః ప్రాణాది దృశ్యప్రపంచమెల్ల నాచే తెలియబడేదన్ని, మిథ్యాభూతమైనది, గనక నేయీమిథ్యాభూతమైన సమస్తదృశ్యప్రపంచమేమిన్నీ నేనుగానని యిట్టిదృఢమైనప్రజ్ఞ యెవరియందుకలదో వారుచండాలులే అవుగాకా, సద్బ్రాహ్మణులే అవుగాకా, అనగా చండాలులు మొదలు

బ్రాహ్మణుని పర్యంతము నెవరైనను వారేసద్గురువులని నమస్కారముచే
స్తావున్నానని శంకరస్వాములవారు ఆనతిచ్చిరి గనక, యిందుకుఉత్త
రగీతలయందు *శ్లో॥ అహంబ్రహ్మేతియస్సర్వం। విజానాతిచసర్వదా। మ
హ్యాత్స్వయమరీన్నామ। సర్వాశీసర్వవిక్రియీ। సర్వంనిషేధంకృత్వాది।
కర్మభిర్నసబద్యతే ॥అర్థము॥యేమహాత్ముడైనానేమి, సర్వము, బ్రహ్మతవి
ఖ్యాతాః। బ్రువీతిబహుధాశ్రుతిః॥ యీసమస్తమున్ను పరబ్రహ్మమేననిఅనేక
శృతిస్మృతులుపలుకుచున్నవిగనక అట్టినిరావరణ పరిపూర్ణబ్రహ్మమేనేను,
నేనేబ్రహ్మముని సర్వదేశసర్వకాల సర్వావస్థలయందును తన్నుతా గురుతె
రుగుచుండెడి బ్రహ్మవేత్త, తనకుఅన్యమైన కామక్రోధాద్యరిషడ్వర్గయు
క్తుండైనను, సర్వాశాపరుండైనను, సర్వవిక్రియుండైనను, లోకములోనింద్య
మైనకర్మలుచేశినను, ఆయాకర్మలచేతకట్టుబడడనుచు అర్జునునకు ఉత్తర
గీతలయం దానతిచ్చిరి, గావున యీరహస్యార్థంబునందుధృడత్వంబుగల
వాడే బ్రహ్మంబని వేదాంతసిద్ధాంతము॥

గద్య

ఇతిశ్రీమనోలయచిత్ప్రకాశ పరమభూమానందయోగీంద్ర
శ్రీమద్వేదాంతి అన్నావధూతవిరచితే గురుశిష్య
సంవాదె మహావాక్యవిచారణే
అన్నావధూతవాగ్భూషణం
సమాప్తః
సర్వంశ్రీగురుపరబ్రహ్మార్పణమస్తు
ఓంతత్సత్.